# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- హోంమంత్రి మహమూద్ అలీ
- చర్లపల్లిలో బీఆర్ఎస్‌లో చేరికలు



మాట్లాడుతున్న రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, చిత్రంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తాడూరి శ్రీనివాస్, బద్రుద్దీన్ తదితరులు

కాప్రా, అక్టోబర్ 28 : యాభై ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసిందని, అలాంటి కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. కాప్రా సర్కిల్ చర్లపల్లిలో ఆ డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ సమావేశానికి హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.కే.బద్రుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ... అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ముస్లిం మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశారని బద్రుద్దీన్ పేర్కొన్నారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు మహేశ్ గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ ఖాయం

**ప్రజయ్ సిటీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



ప్రజయ్ సిటీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, అక్టోబర్ 28: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని శేరిలింగంపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రజయ్ సిటీ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి హాజరై మాట్లాడారు. శేరిలింగంపల్లిని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దామని, రానున్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఇప్పటి వరకు రూ. 9 వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మహిళలు, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం ఈ ఎన్నికల్లో పూర్తి స్థాయి మద్దతు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకేనని ప్రజయ్ సిటీ కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరవై ఏండ్ల అభివృద్ధిని.. పదేండ్లలో చేశాం

**మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి ■ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కేపీహెచ్‌బీ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 28 : కూకట్‌పల్లిలో అరవై ఏండ్లలో జరగని అభివృద్ధిని.. పదేండ్లలో చేసి చూపించానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు అడిగిన పనులన్నీ చేశానని.. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నానని.. మీ బిడ్డగా, మీ కొడుకుగా, మీ అన్నగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రాజకీయాల కోసం ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడి ప్రజలకు మాయమాటలు చెప్పే నేతల మాటలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాలకు అన్యాయం చేసిందన్నారు. దొంగ సర్వేలు, మాయమాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మొద్దని ఎన్నికల్లో వందశాతం బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా వసంతనగర్, భగత్‌సింగ్‌నగర్, సర్దార్‌పటేల్ నగర్, శ్రీలాపార్కు ప్రైడ్, విశ్వంభర, గోపాల్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ 5, 6, 7, 9 ఫేజ్‌లకు చెందిన ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే కృష్ణారావుకు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గౌసుద్దీన్, వెంకటేశ్వర్ రావు, సాయిబాబా చౌదరి, శ్యామలరాజు, ధనలక్ష్మి, పద్మ, నాగేశ్వర్‌రావు, విజయ రామారావు, గోపి, రాజేశ్ రాయ్, సాయిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దు

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**



బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్,అక్టోబర్ 28: ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు చేసే జిమ్మిక్కులు, మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని ఓల్డ్ వెంకటేశ్వనగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బస్తీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ..ప్రతిపక్ష పార్టీలకు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకువస్తారని, అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం ఏమీ చేయని పార్టీలు ఎన్నికలు వస్తున్నాయంటే ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ.. వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని రంగులతో వచ్చినా తెలంగాణలోని పేద ప్రజలంతా గులాబీ జెండా నీడనే కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో గతంలో పనిచేసిన వారు చేసిందేమీ లేదని, ఇప్పుడు మరోసారి వచ్చి ఒక్క చాన్స్ అంటూ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేదల మద్దతుతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, బీఆర్ఎస్ నాయకులు పీరన్‌సాబ్,జావెద్, శ్రీధర్, బరిగెల వెంకటస్వామి, బాబానాయక్, రాజు, రాజేశ్, అరిఫ్, కిశోర్, రమేశ్, వెంకటేశ్, ఫారూక్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా డివిజన్ల కార్పొటర్లు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నేతలు, కార్యకర్తలకు ఎన్నికల ప్రచారం పై దిశా-నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ సారథ్యంలో ఊహించని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని వాటిని నెరవేర్చారని తెలిపారు. ఇతర పార్టీల చేతిలో పెట్టి మరోసారి మోసపోవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగురవేసేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల డివిజన్ల కార్పొరేటర్లు శేషగిరిరావు, జగన్, మంత్రి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు మహ్మద్ రఫీ, నియోజకవర్గ అధ్యక్షుడు సోమేశ్‌యాదవ్, పాటు ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి కృషి



మన్సూరాబాద్ ఎస్‌కే గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 28: మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఎంతో మంది ఉద్యమకారులకు సీఎం కేసీఆర్ ఎన్నో ఉన్నత పదవులు కట్టబెట్టి తగిన గౌరవం కల్పించారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని ఎస్‌కేగార్డెన్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొన్న నియోజకవర్గానికి చెందిన ఉద్యమకారుల సమస్యలను ఇప్పటికే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న 'బండారి'



మీర్‌పేట్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, అక్టోబర్ 28: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహ నగర్, ఎన్టీఆర్‌నగర్ కాలనీల్లో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాలనీలో ఓ వృద్ధురాలిని పింఛన్ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీన్ కరిపె, రంగు ప్రసాద్‌గౌడ్, నవీన్‌గౌడ్, జయపాల్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.